
మల్లాది వెంకట కృష్ణమూర్తి

# కథకుడి కథ




అయిదు రూపాయలు పోతే పోయింది. వస్తే లక్షలు రావచ్చు అనే ఆశే లక్షల మందిని రేసులవైపు దౌడు తీయిస్తుంది. మనిషి బ్రతికేది ఆశవల్లే అనడానికి ఇదో చక్కని నిదర్శనం.

హాయిగా బ్రతకడానికి సరిపడ జీతం వచ్చే వుద్యోగం వున్నా, నాకు ఆ జీతం ఎందుకో తృప్తి ఇవ్వలేదు. అందుకే తేలికగా డబ్బు సంపాదించగలిగే మార్గాన్ని అన్వేషించాను. హైదరాబాద్‌లాంటి నగరంలో, ముఖ్యంగా సెప్టెంబర్ నెలలో కనబడే మార్గం నాలాంటి వాళ్ళకి ఒకటి తారసపడుతుంది.

అదే మలక్‌పేట. అక్కడ జరిగే గుర్రప్పందాలాట. దేముడు మనిషికి సంతోషం, కోపం, దుఃఖంలాంటి గుణాలెలా పెట్టాడో, అలాగే 'ఆశ, కోరిక' కూడా పెట్టాడు. డబ్బు వస్తుందనే ఆశతో మలక్‌పేటలోని రేస్‌కోర్స్‌కి వెళ్ళే దురదృష్టవంతులలో నేనొకణ్ణి.

అక్కడికి వెళ్ళకపోతే మాత్రం, బయటవుంటే ఆదివారాలు ఆ మాత్రం ఖర్చు చేయకుండా వుంటానా అనే మానసికమయిన ఓదార్పుతో అక్కడికి వెళ్ళే వాళ్ళలో నేను కూడా వుంటాను. అలాగే ఆదివారం వెళ్లాను.

రేస్‌కోర్స్‌లో, ఫస్ట్ ఎన్‌క్లోజర్‌లో నిలబడి వున్న సంతోష్‌ని చూసి దిగ్భ్రమ చెందాను. సంతోష్‌కి నాలాగా డబ్బు పిచ్చి వుందని తెలియదు నాకు. దగ్గరకి వెళ్ళి పలకరిస్తే నవ్వాడు మెత్తగా.

"మీరు వస్తూంటారా?" అడిగాడు.

అవునన్నట్లుగా తల వూపాను. ఇంకా ఆ కొత్త వాతావరణానికి, కోలాహలానికి అలవాటుపడని సంతోష్ బెరుకుచూపులని బట్టి పసికట్టాను, సంతోష్ అక్కడికి

రావటం అదే మొదటిసారని.

నా వూహ నిజమే.

"ఇదే మొదటిసారి సార్, సరదాగా చూద్దామని వచ్చాను" కొద్దిగా వుత్సాహంగా చెప్పాడు.

"కాంబినేషన్ ఏమిటి?" అడిగాను.

"అంటే?" అర్థంకాలేదు సంతోష్‌కి.

"జాక్‌పాట్ టిక్కెట్ కొన్నారా?"

"ఒకటి కొన్నాను సరదాగా."

"నెంబర్లు చెప్పండి"

జేబులు తడిమి, పంచ్ చేసిన కార్డు తీసి చూపించాడు. నేను అంతకుముందు రాత్రి కష్టపడి, రేసులో పరిగెత్తే గుర్రాల బరువు, వయసు మొదలయిన వివరాలతో తయారు చేసిన కాంబినేషన్ కాదది ఫోర్త్ లెగ్‌లో తేడా వుంది.

"ఎవరు చెప్పారీనంబర్లు?" అడిగాను టిక్కెట్ తిరిగి ఇచ్చేసి.

"నోటికి వచ్చింది చెప్పాను ఎలాగైనా అయిదు రూపాయలు పోయేవేగా" నవ్వాడు.

"మరయితే దేనికి వచ్చినట్లు? ఇక్కడికి జాక్‌పాట్ టిక్కెట్‌కొని వచ్చే ప్రతీ వ్యక్తికీ, జాక్‌పాట్ తనకే లభిస్తుందనే ఆశ కొంచమయినా వుంటుంది వుండాలి నిజానికి."

"మెటీరియల్ కోసం వచ్చాను. డబ్బు సంపాదించాలని కాదు."

అప్పుడు గుర్తొచ్చింది నాకు, సంతోష్ కథలు వ్రాస్తూంటాడని. ఓసారి బైండ్ చేసిన తన కథల కట్టింగ్స్ నాకిచ్చాడు చదవమని. ఓపికలేక ఇంటివాళ్ళమ్మాయికి ఇచ్చాను చదువుతానంటే

"కథకు ప్లాట్ వెదకడానికి వచ్చారా? జాగ్రత్తగా ఇతరుల సంభాషణ వింటే మీకు తప్పకుండా మంచికథే తడుతుంది".

"ప్లాట్ సిద్ధంగానే వుంది ఈ రేసుల




"ఎవరికిచ్చావ్?" అని గద్దించాడు రాయుడు.

"రామారావ్‌కి" అంది రాధ

"ఎన్నాళ్ళయింది?

"అప్పుడే ఏడాదవుతుంది."

"ఇంతవరకూ నాకెందుకుచెప్పలేదూ?"

"తిడతావని."

"ఓహో! అయితే నీ యిష్టమొచ్చినట్లు ఇచ్చేయడమేనా? బుద్ధిలేదూ?"

"రామారావు చాలా మంచివాడు!"

"అయితే—అడిగి పుచ్చేసుకో-ఇంకెవరికీ యివ్వక!"

"అడిగితే బాగుండదు—ఇవ్వడు!"

"నా కదంతా తెలియదు. రేపీపాటికి అడిగి తీసేసుకోవాలి" అని అరిచాడు రాయుడు

రాయుడు—రాధ. తండ్రి కూతుళ్ళు. మరా యిచ్చేసినది—రాధమ్మగారి మనసు అనీ కథ!

—ముద్దా రమేష్.

గురించి నాకేమీ తెలియదు సహజత్వం కోసం, కొన్ని విషయాలు తెల్సుకోవాలని వచ్చాను" చెప్పాడు సంతోష్.

"మెటీరియల్ కోసం ఇంత దూరం వచ్చారా?" అడిగాను నవ్వి చెప్పాడు.

"కథంతా ఇక్కడే జరుగుతుంది. మీరు టైప్‌రైటర్స్ లేకుండా ఎలా మీ టైప్ ఇన్‌స్టిట్యూట్‌ని నడపలేరో, అలానే నేను కూడా మెటీరియల్ లేకుండా కథ వ్రాయ లేను."

"కేరీ ఫార్వర్డ్ అయింది ఎవరి అదృష్టం ఎలా వుంటుందో ఈసారి."

"అంటే?" అడిగాడు.

"నిన్న జరిగిన రేస్‌లో ఎవరూ జాక్ పాట్‌ని సాల్వ్ చేయలేక పోయారు నిన్న వచ్చిన కలెక్షనంతా ఈ రోజు ఎవరు జాక్‌పాట్ సాల్వ్ చేస్తారో వాళ్ళకి లభిస్తుంది. నిన్నటి కలెక్షన్ లక్షాతొంభై ఆరువేల రూపాయలుకాక, ఇవాల్టి దాని కన్నా ఎక్కువ వుంటుంది"

మొదటి రేసు మొదలయింది. మాటల్లో మొదటి రేస్ జాక్‌పాట్‌లో కలపరని చెప్పాను.

"చూసారా తెలియక ఇది రాసివుంటే పాఠకులు విమర్శిస్తారు ఇలాంటివి తెల్సుకోవాలనే వచ్చాను"

జాక్‌పాట్ తనాలా ట్రిబిల్ ఈవెంట్, ఫోర్ కేస్ట్, విన్, ప్లేస్ మొదలయిన బెట్స్ గురించి వివరిస్తే, శ్రద్ధగా కొన్ని పాయింట్స్ తనతో తెచ్చుకున్న నోట్ బుక్‌లో వ్రాసుకున్నాడు సంతోష్ ఫొటో ఫినిష్, నెక్, గుర్రం ఖరీదు, మెంబర్స్ ఎంక్లోజర్, ఇంకా చాలా వివరాలు వ్రాసు కున్నాడు. కొద్దిగా నవ్వొచ్చింది నాకు సంతోష్ విద్యార్థిలా అలా వ్రాసుకుంటే.

రేస్‌కోర్స్‌లోని వాళ్ళంతా తమ అదృష్టం ఎలా వుంటుందా అని ఆతృతగా ఎదురుచూస్తూంటే, నా ప్రక్కన కూర్చున్న సంతోష్ మాత్రం తీరికగా సిగరెట్ త్రాగుతూ, రేస్ చూసే వాళ్ళని పరికిస్తు న్నాడు.

తనకి పనికి వచ్చే పాత్రల కోసమేమో? అదే నిజమయితే, ప్రతీరచయితా ఓ దొంగ కింద జమ ఎవరినో చూసి, వాళ్ళని గురించి తనిష్టం వచ్చినట్లు వూహించి, వాళ్ళని కాగితం మీద అనేక రకాలుగా మార్చివ్రాసి ఒకోసారి వాళ్ళని చంపేసి

మొదటి రేసు ముగిసింది. సంతోష్ తన నోట్ పుస్తకంలో మరికాస్త ఏదో వ్రాసు కున్నాడు

"మొదటి లెగ్ సాల్వ్ అయింది. దేముడి దయవల్ల మిగతా నాలుగు లెగ్స్ కూడా సాల్వ్ అయితే బావుణ్ణు" అన్నాను. థ్రిల్ మొదలయింది నాలో నా జేబులో అరవై రూపాయలు విలువ చేసే పన్నెండు జాక్‌పాట్ టిక్కెట్స్ వున్నాయి

రెండో రేసు మొదలయేముందు సంతోష్ తను వ్రాయబోయే కథ టూకీగా చెప్పాడు.


"ఎలా వుంది?" అడిగాడు కథ పూర్తయ్యాక,

"బావుంది ముగింపు ఆ విధంగా వుంటుందనుకోలేదా" చెప్పాను

సంతోష్ కళ్లు కొద్దిగా మిలమిలా మెరిసాయి

"నిజంగా ముగింపు ఆ విధంగా

# ఓ ప్రేమకథ–




వుంటుందనుకోలేదు?" అడిగాడు.

"అనుకోలేదు. ఏం?"

"అయితే కథ సక్సెస్ ముగింపు అనుకోని విధంగా వుంటే అది మంచి కథ కింద లెక్క. ఓ. హెన్రీ పద్ధతి అది."

"ఓ. హెన్రీ?" అడిగాను.

"ఓ. హెన్రీ కొన్నివందల కథలు వ్రాసాడు ఇంగ్లీష్‌లో. ఓ. హెన్రీ కథలు వూహకందకుండా, ఆశ్చర్యం కలిగించే మలుపుతో ముగుస్తాయి 'మేగెస్‌గిఫ్ట్'అనే కథ చెప్తాను వినండి ఉదాహరణకి."

రెండో రేసు మొదలయింది. సంతోష్ కథ చెప్పి అడిగాడు. "ఎలావుంది ఇది?"

"సారీ. అంతా వినలేదు. సెకండ్ లెగ్ కూడా సాల్వ్ అయింది. 'ట్వంటీత్ సెంచరీ'నే ముందర వచ్చింది నేననుకున్నట్లుగా."

సంతోష్ మొహం కొద్దిగా కోపంగా ముడుచుకుంది. "ఓ గొప్ప హెన్రీ కథ మిస్ అయ్యారు" అన్నాడు.

"జాక్‌పాట్ వస్తే ఏంచేస్తారు?" అడిగాను మూడో రేసు మొదలయే ముందు.

"రాదు."

"మీ కథలో రాదనుకోండి. కాని నిజంగా వస్తే మీకు?"

"రేపు మధ్యాహ్నం ఒంటిగంటం పావుకి వెళ్ళే విమానంలో బొంబె వెళ్తాను వెంటనే కేవలం విమానంలో జరిగే కథకి ఓ మంచి ప్లాట్ వుంది నా దగ్గర. బొంబేలాంటి పురాతనమయిన నగరంలో జరిగే కథకి కూడా నా దగ్గర మంచి ప్లాట్ వుంది. చాలా రోజులనుంచి బొంబే చూడాలని కూడా వుంది. సరదాగా ఓ నాలుగయిదులు రోజులక్కడ అక్కయ్య దగ్గిర వుండి, బొంబే దగ్గిరలోనే వున్న పురాతనమయిన కేవ్స్ చూపి, కొన్ని

పాయింట్స్ నోట్ చేసుకుని వచ్చేస్తాను."

"మిగతా డబ్బుతో?"

"ఆలోచించాలి."

రేస్‌కోర్స్‌లో పరిచయమయిన అనేక మందిని అడిగాను జాక్‌పాట్ తగిలితే, ఆ డబ్బుతో ఏంచేస్తారని? కేవలం పది పేజీల కథ వ్రాయడం కోసం విమానం ఎక్కుతానని, బొంబే వెళ్తాననీ ఇంతదాకా సమాధానం చెప్పలేదు నాకు, ఎవరూ. నేను విన్న అనేక వందల సమాధానా లన్నిటికన్నా సంతోష్ చెప్పిన జవాబు వింతగా వుంది నాకు.

"కాసేపు అలా తిరిగి వస్తాను." అన్నాడు సంతోష్ మూడో రేస్ అయాక లేచి.

నేను 'బాపూస్ గిఫ్ట్' ముందు వస్తుందా? లేక 'జోకర్' ముందు వస్తుందా అన్న మీమాంసలో వున్నాను. తల వూపాను యధాలాపంగా.

అన్ని రేస్‌లు అయిపోయాయి. నాకు రాలేదు జాక్‌పాట్ ఈసారి కూడా.

కాంటీన్‌లో ఓ స్నేహితుడు కనబడి చెప్పాడు నా దగ్గరకి వచ్చి.

"జాక్‌పాట్ ఇద్దరు సాల్వ్ చేసారు. ఒకొక్కరికీ లక్ష ఎనభై వేల చిల్లర వచ్చిందట." చెప్పాడతను.

"నాకు ప్లేస్, విన్‌లలో ఖర్చు లొచ్చాయి" చెప్పాను నిర్లిప్తంగా.

"మీ లైబ్రరీ ఫ్రండ్‌కి తగిలింది జాక్‌పాట్. ఆయన ఎప్పుడూ కనబడలేదే రేస్‌కోర్స్‌లో" అడిగాడతను అకస్మాత్తుగా.


"లైబ్రరీ మిత్రుడా?" అడిగాను చటుక్కున నేను.

"అవును. కథలూ అవీ రాస్తూంటాడు."


క్రొత్తది!
అమృతాంజన్ లిమిటెడ్‌వారి విశిష్ఠమైన
ఆముదము
శుద్ధిచేసినది వాసనలేనిది.
అమృతాంజన్ ఆముదము
మూడు సైజులలో 50 మిలి 100 మిలి 200 మిలి
OBM 3270 A/3 RTG




ఓ ప్రేమకథ



"సంతోష్?"

"కరెక్ట్."

"అరే!"

సంతోష్ సిటీ సెంట్రల్ లైబ్రరీలో లైబ్రేరియన్‌గా పనిచేస్తున్నాడు

* * *

సంతోష్ ఇరవై ఆరేళ్ళ చక్కటి రచయిత. కథలు బాగా వ్రాస్తాడని ఇంటి వాళ్ళమ్మాయి అనేకసార్లు మెచ్చుకొంది.

ఆ వార్త తెలిసి చాలా బాధపడ్డాను. కావాలని లైబ్రరీనుంచి 88 కథలున్న రెండు ఓ. హెన్రీ కథల సంపుటిలు తెప్పించి చదివాను

సంతోష్ చెప్పింది నిజమే. మంచి కథలు. చాలా మంచి కథలు అవి. ఆ కథల్లో గొప్పదనం, రచయిత పాఠకుడి వూహకి అందకుండా, కథలని ఎదురు చూడని విధంగా ముగించేస్తాడు.

సంతోష్‌కి ఓ హెన్రీ కథలంటే బాగా ఇష్టం. "మేగెస్ గిఫ్ట్' కథ అన్నా "ఆఫ్టర్ ట్వంటీ ఇయర్స్" అన్న కథ అన్నా అమిత ఇష్టం. ఇంగ్లీష్ రచయిత ఓ. హెన్రీ అభిమాని తెలుగు రచయిత సంతోష్.

ఓ. హెన్రీ కథలు, ఆ కథల్లోని అనుకోని ముగింపు నచ్చే సంతోష్

ఓ హెన్రీ ఈనాడు బ్రతికుంటే తన అభిమాని సంతోష్ జీవితంలోంచి మంచి కథ మరోటి అల్లగలిగేవాడేమో అనిపిస్తుంది నాకు

సంతోష్ నాతో చెప్పినట్లుగానే, జాక్‌పాట్ డబ్బుతో మర్నాడు బొంబేకి బయలుదేరాడు విమానంలో. ఆ విమానం మధ్యలో కూలిపోతుందని, తన జీవితం అలా ముగిస్తుందనీ తెలిస్తే, సంతోష్ ఆ విమానమే కాదు. అసలు ఎప్పటికీ విమానమే ఎక్కేవాడు కాదు.

తను మెచ్చుకునే కథల్లోని ముగింపు లాంటిది సంతోష్ జీవితాన్ని వరించింది- బేంక్‌లో, సంతోష్ ఎకౌంట్‌లో ఇప్పుడు ఎంతో డబ్బు,ఎవరికీ వుపయోగపడకుండా.

ఓ. హెన్రీ ఒక్కసారి బ్రతికితే ఎంత బావుండును అనిపిస్తోంది ఇప్పుడు నాకు.

***